అలా కొన్నాళ్ళ్ళ గడిచాయి . ఒక రోజున నిద్రలేచే సిరికి వూ తంగ్రు డికి ఒళ్ళంతానొప్పి లు గా అనిపీంచింది. వీరయ్యు య్యకు చెబితే, ''అలాగని పిని ఎగవేస్తానంటే కుదరదు . నువ్వూ పినిచేస్తేనే, నేను నీకు తిండి పేడ తాను ,'' అన్నాడు .

శ్రీరామ కమల్

ఆ సివు యు ంలో వూ తంగ్ర డికి ఆకలిగా కూడా లేదు . అందు కని వాడు ఆ రోజుకు పినిచేయ్య కూడదను కుని, నడవలేక నడు చు కుంటూ ఓ వైద్యుడింటికి వెళ్ళి, తన బాధ చెప్పుకున్నాడు. వైద్యుడు వాణ్ణి పరీక్షించి, ''నీకు జ్వర వ్ము చ్చింది. డబ్బిస్తే వు ంది స్తాను ,'' అన్నాడు .


''అయ్యో ! నా దగ్గిర డబ్బు లేదు . తవు రి ప్పిడు వు ందిస్తే, నయ్యి వు య్యాక వీ ఇంట్లో పినిచేసీ బ్రు ణం తీర్చుకోగలను ,'' అన్నాడు వూ తంగ్ర డు .

వైద్యుడందుకొప్పుకోక, ''నువ్వెవరింట్లో పిని చేసీనా, డబ్బు వీరయ్య కే ఇవ్వాలి. కాబట్టి న వ్విప్పిడు వీరయ్యనే అడిగి డబ్బు తీసి కుని రా,'' అన్నాడు .

వైద్యుడి వూ టల ద్వారా, వీరయ్య తనవల్ల ధనలాభంపొందు తు న్నాడని, వూ తంగ్ర డికి అర్థమైంది. వాడు వీరయ్య ఇంటికి వెళ్ళి, వైద్యుడన్న మాటలు చెప్పాడు.

వూ తంగ్ర డు తనను నిలదీస్తున్నాడని అను వూ నించిన వీరయ్య కోపంగా, ''నేను నీకు తిండి పెడతానన్నానేతప్ప, వైద్యం చేయిస్తా ననలేదు . ఐనా, న వ్వూచేసు పినికి వచ్చే డబ్బు, నీ తిండికే చాలదు . ఆపైన, రాత్రి పై టనన్ను ఇంటి అర్ర గ వీ ద ఊరికే పిడు కోనిస్తున్నాను కూడా,'' అన్నాడు .

''ఇప్పిడు నాకు జ్వరమొచ్చింది. ముందు నాకు వైద్యానికి డబ్బివ్వండి. ఆ తర్వాత మీరెలా చెబితే అలా నడుచుకుంటాను,'' అంటూ వూ తంగ్ర డు , వీరయ్యను బ్రతివూ లాడు .




కానీ, వీరయ్య ఏవూ త్రం చలించక, ''ఏదోబదవాడివని జాలిపిడి చేరదీశాను తప్పి, నా వద్ద డబ్బేవీ వూ లిగి పొవడంలేదు . ఊరికే ఎవరైనా సాయపడతారేమో వెళ్ళి నీ ప్రయ త్నం న వ్వూచేసి కో,'' అంటూ విసి క్కున్నాడు .

వూ తంగ్ర డు తను పినిచేసీన ఒకో ఇంటికీ వెళ్ళి డబ్బడిగితే ఒక్కరూ ఇవ్వలేదు . వాడు వు ళ్ళీ వైద్యుడింటికే వెళ్ళి, ''దిక్కులేని వాణ్ణి. తవు రే నన్ను కనికరించి వైద్యం చేస్తే ఏదో రోజున తప్పిక వీ బ్రు ణం తీర్చుకుంటాను ,'' అని కళ్ళనీళ్ళ పిర్యంతవు య్యాడు .

''దిక్కులేని వాళ్ళకు, దేవుడే దిక్కు! వైద్యుడు కాదు,'' అన్నాడు వైద్యుడు.

చేసు ది లేక వూ తంగ్ర డు , శివాలయు ంకేసీ బయు ల్దేరాడు . అప్పిటికే ఆకాశం వు బ్బులు పిట్టి ఉరుములతో, మెరుపులతో ఫెళఫెళ



వు ంటూ జడివాన ప్రారంభమైంది. వాడు శివాలయూ న్ని చేరి, ''స్వావీ ! నాకు కళ్ళ తిర్ర గు తు న్నాయి . నీరసిం వచ్చేస్తోంది. న్న వ్వే కాపాడాలి,'' అంటూ నంది విగ్రహిం పిక్కన స్పి హి తప్పి పిడిపొయూ డ్రు .

ఐదార్ర నివి షాలు గడిచేలోపిల, అప్పి టికే ఉరవళ్ళ పిరవళ్ళతో ప్రివహిస్తు న్న గోదా వరి పోంగి, వరద నీర్ర ఊళ్ళో ప్రివేశించి గు డిసేలన్నీ కొట్టు కుపొయూ యి ; చాలా ఇళ్ళ వు నిగి పొయూ యి . ఎన్నో ఎకరాల పింట నీటిపాలైంది. గ్రావు స్థి లందర్రూ చూదా గొప్పె తేడా వు రిచి, ఒకరికొకర్ర సాయు పిడ్డార్ర . గ్రావూ ధికారి వు ందీ వూ ర్బలంతో వు ందు కొచ్చి, ఊరి వాళ్ళకు ధైర్యం చెప్పాడు. గు డి వు ందు పిడు న్న వూ తంగ్ర ణ్ణి ఎవరో రాంచి స్పి రాత ప్రాంతానికి తీసుకెళ్ళారు.

ఈలోగా కబు ర్ర తెలిసీన ఆ దేశపురాజు, వు హిషాపిరానికి నందివర్మ అనే వాణ్ణి రాజ ప్రితినిధిగా పింపాడ్రు . అయ్ర న ఆధ్వర్యంలో ఏర్పడిన పిరావాసి కేంద్రాలలో నిరాశ్రయ్రు లందర్రూ తలదాచు కున్నార్ర . వరద బాధిత్రు లకు ఆహారం, బట్టలు , వైద్య సిహాయ్రు ం ఉచితంగా లభించాయి .

వూ తంగ్ర డికి డబ్బివ్వకుండానే వైద్యం జరిగింది, పిని చేయ్రు కుండానే తిండి దొరి కింది. అంతే కాదు - వరదలో అనాథలైన పిసీవారిని విద్యాభ్యాసానికై గురుకులాలకు పిరాు ఏర్పాటు కూడా జరగడంతో, వాడి ఆనందానికి అంత్రు లేదు .

పిరవు శివుత్రు తనవ్రు రవిని, తన ధూ తవ్ర వు హిషాపిరానికి పింపాడను కుని వాడ్రు , నందివర్మను దర్శించి కాళ్ళకు వ్రు క్కి,

"అయ్యా! తమరు కైలాసానికి తిరిగి వెళ్ళినప్పుడు, పరమ శివుడికి, నా కృతజ్ఞతలు తెలపండి," అన్నాడు.

ఆ మాటలు అర్థంకాని నందివర్మ, మాతంగుణ్ణడిగి వివరాలు తెలుసుకుని, "ఓరీ! నేను శివదూతను కాను. నీవంటి అనాథలకు, అసహాయులకు సాయపడమని మన దేశపు రాజు పంపగా వచ్చిన రాజప్రతినిధిని. మన రాజు మామంచివాడు. ఆయన చల్లగా ఉంటే నీబోటి వాళ్ళకు మేలు జరుగుతుంది. నీవు పరమ శివుణ్ణి నమ్మేవాడివైతే, మన రాజుకు ఆయురారోగ్య ఐశ్వర్యాలనివ్వమని, ఆ దేవదేవుణ్ణి ప్రార్థించు," అన్నాడు.


వెంటనే మాతంగుడు రెండు చేతులూ జోడించి కళ్ళు మూసుకుని, "దేవదేవా! నేనిక్కడి నుంచే నీకు, నా ప్రార్థన వినిపిస్తున్నాను. ఈ దేశపురాజు మామంచివాడట. ఆయన్ను చల్లగా చూడు. ఆయన మాబోటి వాళ్ళకు సాయపడేందుకుగాను ప్రతి ఊరుకూ, పట్టణానికీ గంగమ్మను పంపి వరదల్లో ముంచెత్తు!" అన్నాడు గట్టిగా.

అది విని నందివర్మ కోపంగా, "మూర్ఖుడా! దేశానికి వరదలు రావాలంటావా! అదేం ప్రార్థన?" అంటూ గద్దించాడు.

మాతంగుడు అమాయకంగా, "అయ్యా! నేను జ్వరంతో బాధపడుతూంటే, వైద్యుడితో సహా ఊళ్ళో ఎవ్వరూ నన్ను పట్టించుకోలేదు. వరద రాకపోతే నేను జ్వరంతో చచ్చిపోయే వాణ్ణేమో కూడా. కూడూ, గుడ్డా, నీడా లేని పేదవాళ్ళకు, వరదల్లో పోయేదేమీ ఉండదు. రాజుగారిచ్చేదంతా మాకు లాభమే కదా. లాభంకోసం దేవుణ్ణి ప్రార్థిస్తే తప్పా?" అన్నాడు.

నందివర్మ ముందు తెల్లబోయినా తర్వాత అసలు సంగతి గ్రహించి, రాజధానికి వెళ్ళాక రాజుకు విషయం విన్నవించాడు. అది విన్న రాజు, వరదల్లాంటి ఉత్పాతాలొచ్చినప్పుడే కాక, అన్ని వేళలా పేదలకు సాయపడే పథకాలను రూపొందించి అమలు పరిచాడు.

మాతంగుడు అమాయకత కొద్దీ చేసిన ప్రార్థన మహిమో అని ఆ తరవాత వచ్చిన పథకాల ఫలితంగా దేశప్రజలు సుఖసంతోషాలతో జీవించారు.



మహనీయుల జీవితాల్లో ఆసక్తికర ఉదంతాలు (5)

ప్రకృతిలో దాగి ఉన్న పరమానందం!

ప్రశాంత ఉషోదయ సమయం. వర్షాకాలం సమీపిస్తుండడంతో మరింత ప్రశాంత గంభీరంగా కనిపిస్తోంది వాతావరణం. అది నూటయాభై సంవత్సరాల నాటి గ్రామీణ భారతం. చెట్లపై అప్పుడప్పుడు వినిపించే పక్షుల కిలకిలారావాలు; ఆవుల, లేగల అంబారావాలు; ఎప్పుడో వినిపించే కుక్కల అరుపులు; అక్కడక్కడ మానవ కంఠస్వరాలు. ఇవి తప్ప వాతావరణం చాలా నిశ్శబ్దంగా ఉంది. ఇప్పటిలా వాహనాల రణగొణ ధ్వనులు, మైక్రోఫోన్లు, రేడియోలు, చెవులను తూట్లు చేసే శబ్దాలు అసలు లేవు.

ఆ గ్రామానికి చెందిన ఆరేళ్ళ కుర్రవాడొకడు సమీపంలో ఉన్న వరి పొలాల గుండా నడిచి వెళుతున్నాడు. చుట్టూ పచ్చటి పైరులు, వర్షానికి స్వాగతం పలుకుతూ తలలూపుతున్నాయా అన్నట్టు కనిపించే చెట్లు; అంతటా నిండి సర్వత్రా వ్యాపించిన ప్రశాంతత, ఆ కుర్రవాడికెంతో ఆనందం కలిగించాయి. ఆకాశంలో అక్కడక్కడా కనిపించిన



వే ఘశకలాలు క్రవు క్రవు ంగా పేద్దవువుతూ నాలు గు వైపులా వ్యాపించసాగాయి. చూ స్తూండగానే ఆకాశ వు ంతా కారు వే ఘా లతో నిండిపోయి ంది.

ఆ కుర్రవాడు ఆగి, మెల్లగా తలెత్తి ఆకాశం కేసి చూ శాడు. ఆహా! ప్రక తి ఎంత వు నోహరం! వు హాద్భుతం!! అని ఆశ్చర్యపోయా డు. అంతకు వు ందు వు ంచే అలలు అలలు గా అల్లనల్లన వీచే పిల్లగాలు లు ఆ పిసివాడి శరీరాన్ని తాకుతూ హాయి ని కలిగిస్తున్నాయి. గాలికి రెపరెపలాడే ఆకుల సివ్వడు లు పిసివాడి వీను లకు వు ధు వు ర సింగీతంలా వినిపించాయి. ఆహా! ప్రపం చవే ఆనంద నిలయ వు ం కదా!

హఠాత్తు గా ఓ అద్భుత ద శ్యం పిసివాడికి కని పించింది. ఆకాశంలో కారు వు బ్బుల, నీలివే ఘా ల తెరను ఆను కుని తెల్లటి కొంగలబారు ఎగు రు తూ వెళ్ళడం చూ సి ఆనంద వు గ్నుడయ్యా డు. దేవుడా! ఆ అద్భుత ద శ్యాన్ని ఆస్వాదిం చడం ఎలా! ఆ ఆనంద పారవశ్యాన్ని అభివర్ణించడం ఎవరితరం?

కారు వే ఘా లనూ, తెల్ల కొంగలనూ, అనంత అద్భుత నిలయమైన ఆకాశాన్ని చూసిన పసి వాడు ఆనంద పారవశ్యంతో, స్ప హకోల్పో యి పిచ్చటి గడ్డిపైపడిపోయా డు. అద ష్టవశాత్తు, ఆ దారిన వెళుతూన్న గ్రావు స్థు లు కొందరు పిసి వాణ్ణి చూ సి, గు ర్తించి ఇంటికి తీసు కువచ్చారు.

ఆ పసివాడు వేరెవరో కాదు. ఉత్తరోత్తరా శ్రీ రావు క ష్ణ పిరవు హంసి (1836-1886)గా భక్తులతో, శిష్యగణంతో కొనియా డబడిన బెంగాల కావు ర్పుకూరకు చెందిన గదాధరుడు. ఆ ఉదయం ఆయ న పొందిన అపూర్వమైన అనుభూ తినే సివూ ధి అంటారు. అదొక వు హోత్క ష్ట ధ్యానాతీతస్థితి. యోగం ద్వారానే ఆ స్థితిని చేరడం సాధ్యవు వుతు ంది. అయి తే, గదాధరు డికి ఆనాటి ను ంచి వు ళ్ళీ వు ళ్ళీ అదే స్థితి పిలు సార్లు సింప్రాప్తి వు యి ంది. ధన సంపాదన, సామాజిక విజయాలు మొదలైన ఐహిక సు ఖాలు ఏవీ ఇవ్వలేని అవ్యాజవైున ఆనందాను భూ తిని సివూ ధి స్థితిలో ఉన్నప్పుడు అను భవిస్తారు.

చూసే కళ్ళూ, చూ డగలిగిన వు నసూ ఉంటే సూ ర్యోదయ ంలో, సూ ర్యాస్తవు య ంలో, విక సించే పువ్వులో, మెరిసే నక్షత్రాలలో, తేలిపోయే వే ఘా లలో ఎన్నెన్ని అందాలు! ఎన్నెన్ని ఆనం దాలు!! సు ప్రసిద్ధ కవి విలియ ం బ్లేక్ (1757-1827) సేలవిచ్చినట్టు-

ఇసు కరేణు వులో విశాల జగత్తునూ,
అడవి పిువ్వులో అందాల స్వర్గాన్నీ తిలకిస్తూ,
అరచేతిలో అనంతత్వాన్ని బిగించి
ఘడియ లో శాశ్వతత్వాన్ని గు ర్తించగలవారికే
అసిలైన ఆనందం సొంతం సొంతం!

శ్రీరావు క ష్ణ పిరవు హంసి వంటి వు హనీయు ల, వూ ర్మికవాదు ల జీవితాలు అది సాధ్యం అని చాటు తు న్నాయి!

-(ఎం.డి)

చందమామ క్విజ్-2 సమాధానాలు

1. ఇరవై అయి దు.
2. వూ ర్చ్ 21,22.
3. శ్రీధరు డు; ధైర్యేసాహసలక్ష్మి.
4. అడవుల నిర్మూ లన, నదు ల కాలు ష్యం, శబ్దకాలు ష్యం, వాయు కాలు ష్యం, భూ కాలు ష్యం.
5. దేవతల వినోదం.
6. బానిసివాడి భవిష్యవాణి.
7. సివు ద్రం-ఉప్పునీళ్ళు, సు జూ దంపితు లూ అతడి కొడు కు.

చందమామ కబుర్లు



బిడ్డ చదువు కోసం!

ప్రైవేటు పాఠశాల విద్య అమెరికాలోనూ చవుకేమీ కాదు. పిల్లల చదువు కోసం ఖర్చుచేయడానికి కావలసిన డబ్బు సంపాదించడానికి తల్లితండ్రులు రకరకాలుగా ప్రయత్నిస్తుంటారు. అందుకోసం ఒక తల్లి చొరవతో సరికొత్త మార్గాన్ని అవలంబించింది. కారొలిన స్మిత అనే అమెరికా మహిళ తన నుదుటిని అందుకోసం ఉపయోగించుకోవాలని ఆలోచించి-తన నుదుటి భాగాన్ని 'అడ్వర్‌టైజింగ్‌స్పేస్'గా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు 'ఇంటర్‌నెట్'లో తెలియజేసింది. దాన్ని చూసిన ఓ జూదశాల యాజమాన్యం ఆమె నుదుటి మీద తమ సంస్థ పేరును రాసి ప్రచారం చేసుకోవడానికి సిద్ధపడింది.

ఉటా, సాల్ట్ లేక్ సిటీలో జరిగిన ఈ పచ్చబొట్టు పొడిచిన కార్యక్రమాన్ని, పత్రికలూ, టీవీలూ బాగా కవర్ చేశాయి. ఆ దృశ్యాన్ని చూసిన ప్రజలు విస్మయం చెందారు. మార్కెటింగ్ ప్రచారంలో ప్రవేశించిన ఈ నూతన పోకడను చూసి చాలామంది ఆశ్చర్యపడ్డారు. "పిల్లలకిది మూర్ఖత్వంలా కనిపించినా, నేనది చేసి తీరవలసిన నిర్బంధం ఏర్పడింది. ఇప్పటి పరిస్థితిలో 10,000 డాలర్లు నాకు మిలియన్ డాలర్లతో సమానం... దీన్ని నా బిడ్డ చదువుకోసం చేస్తున్నాను. నా బిడ్డ బంగారు భవిష్యత్తు కోసం చేస్తున్న చిన్న త్యాగం ఇది," అంటోంది కారొలిన్‌స్మిత ఎంతో తృప్తిగా.

క్రీడా విశ్వవిద్యాలయం



చెన్నైలోని 'కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్' మన దేశంలోనే క్రీడలకని ప్రత్యేకంగా స్థాపించబడిన మొట్టమొదటి క్రీడా విద్యాసంస్థ. ఇప్పుడు చెన్నయ్‌లో దేశం మొత్తం మీద ప్రప్రథమంగా క్రీడలకంటూ ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడానికి ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్రపతి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం ఈ విశ్వవిద్యాలయ స్థాపన పథకానికి ఆమోదం తెలియజేసినట్టు వార్తలు వెలువడ్డాయి. చెన్నయ్ సమీపంలోని శ్రీ పెరుంబుదూరులో గాని, కారైక్కుడిలో గాని ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్టు చెబుతున్నారు.



భక్తిఫలం

శ్రీనివాసిపురం అనే గ్రామంలో వెంకయ్యదాసు అనే చర్మకారుడు ఉండేవాడు. అతడికి చెప్పులు కుట్టడంలో మంచి ప్రావీణ్యం ఉండేది. అంతకు మించి వృత్తిపై అమితమైన భక్తి ఉండేది. ఉదయం లేవగానే చెప్పులు కుట్టడానికి ఉపయోగించే పనిముట్లకు దణ్ణం పెట్టుకునేవాడు. వాటిని శుభ్రంగా తుడిచి పని ప్రారంభించేవాడు.


వెంకయ్యదాసు భార్య చిన్నమ్మ అణకువ కలిగిన ఇల్లాలు. తిరుమలేశుని భక్తురాలు. చిన్నప్పటి నుంచి వెంకటేశ్వరస్వామిని గురించిన మహిమలు కథలు కథలుగా వినడం వల్ల, ఒక్కసారైనా కొండకు వెళ్ళి స్వామిని దర్శించి రావాలని కలలు కంటూ ఉండేది. ఆ సంగతి తరచూ భర్తతో చెబుతూ ఉండేది. కానీ, తమ వంటి పేదలు అంతదూరం వెళ్ళి స్వామిని దర్శించుకురావడం కష్టమనిపించేది. అయితే, రోజులు గడిచేకొద్దీ తిరుమలేశుని దర్శించాలన్న కోరిక ఆమెలో బలపడిందే తప్ప తగ్గలేదు.

వెంకయ్యదాసు తనను ప్రాణప్రదంగా చూసుకునే భార్య కోర్కె తీర్చడం తన ధర్మంగా భావించాడు. అయినా ఎంత కష్టపడ్డా అతడి సంపాదన రోజుగడవడానికి సరిపోతున్నదే గాని, దమ్మిడీ మిగల్చలేకపోయాడు. దాంతో చిన్నమ్మ తీవ్రంగా ఆలోచించి, చుట్టుపక్కల ఇళ్ళకు వెళ్ళి పాచిపనులు చేయసాగింది. అది తెలిసిన వెంకయ్యదాసు ఎంతగానో నొచ్చుకుని, "మన కుటుంబం జరుగుబాటుకు నా సంపాదన సరిపోతుంది కదా? నువ్వెందుకు పాచిపనికి వెళతావు? వద్దు," అని వారించాడు.

అందుకు చిన్నమ్మ, "రేపు పిల్లలు పుడితే సంసారం పెద్దదవుతుంది. నా సంపాదన దాచి ఉంచితే, అప్పుడు మనకు అంతగా ఇబ్బంది ఉండదు," అని సర్ది చెప్పింది.

ఏడాది తరవాత చిన్నమ్మ తాను దాచిన డబ్బు లెక్కపెట్టి, అది తమ తిరుమల ప్రయాణానికి సరిపోతుందని సంబరపడింది. ఆ

ఎస్. శివనాగేశ్వరరావు



సొమ్మును భర్త చేతిలో పెట్టి, ''కొండకు వెళ్ళి స్వామి ని దర్శించు కుని వద్దాం,'' అన్నది ఉత్సాహంగా.

భార్య పట్టుదలను వెంకయ్యదాసు మురిసి పోయాడు. కొండకు వెళ్ళడానికి సమ్మతించాడు. అంతలో అతడికో సందేహం కలిగింది. భార్య దాచిపెట్టిన డబ్బు ఒకరికయితే తిరుమలకు వెళ్ళి రావడానికి సరిపోతుంది. ఇద్దరికయితే చాలదనిపించింది. ఆమాట భార్యతో చెబితే, ''ఉన్న డబ్బుతో ఇద్దరం వెళదాం. మనం దర్శించడం స్వామికి ఆమోదమయితే, ఆయనే మన తిరుగు ప్రయాణానికి సొమ్ము ఏర్పాటు చేస్తాడు,'' అన్నది.

ఆ సలహా వెంకయ్యదాసుకు నచ్చింది. మంచిరోజు చూసుకుని ఇద్దరూ తిరుమల ప్రయాణం కట్టారు. వెంకయ్యదాసు అప్పుడు కూడా తన పనిముట్లను మరిచిపోలేదు. ముఖ్యమైన చిన్న పనిముట్లను తీసి, కళ్ళకద్దుకుని తన సంచీలో భద్రపరచుకుని మరీ బయలుదేరాడు.

కొన్నిరోజుల ప్రయాణం తరవాత వెంకయ్య దంపతులు తిరుపతి చేరుకుని, కొండెక్కి ఆలయాన్ని సమీపిస్తూండగా, తిరుచానూరు జమీందారు కాలినడకన స్వామి దర్శనానికి వెళుతూండడం కనిపించింది. సేవకులు ఆయన మీద ఎండ పడకుండా గొడుగు పడుతున్నారు. అంతలో జమీందారు కాలి చెప్పొకటి తెగింది. మరో జత చెప్పులు సిద్ధంగా ఉంచనందుకు ఆయన సేవకుల మీద మండి పడ్డాడు. ఆ దృశ్యం చూసిన వెంకయ్యదాసు జమీందారును సమీపించి దణ్ణం పెట్టి, ''అయ్యా, ఒక్క క్షణంలో తమ చెప్పు బాగు చేస్తాను,'' అని ఒంగి వెంట తెచ్చిన సంచీలోంచి పెద్ద సూది, దారం తీసి జమీందారు పాదం బయటకు తీయకుండానే ఒడుపుగా తెగిన చెప్పును కుట్టాడు. అతని నైపుణ్యానికి జమీందారు సంతోషించాడు.

అదే సమయంలో అటుగా వచ్చిన జమీందారు బంధువొకాయన, జమీందారును చూసి, ''ఆహా, మీరు ఇంకా ఇక్కడే ఉన్నారా!'' అంటూ పలకరించాడు. ఆ తరవాత జమీందారూ, బంధువూ ఆ మాటా, ఈ మాటా మాట్లాడుకుంటూ ఆలయం కేసి నడుసాగారు.

వారి వెనకగా స్వామి సన్నిధికి చేరిన వెంకయ్యదాసు దంపతులు, స్వామి దర్శనం చేసుకుని తమ జన్మ ధన్యమయిందని పరమానందం చెందారు. ఆలయంలో పెట్టిన

ప్రసాదంతో కడుపు నింపుకుని వెలుపలికి వచ్చారు. అప్పటికి వాళ్ళు తెచ్చుకున్న డబ్బు దమ్మిడీ లేకుండా ఖర్చయి పోయింది. ఇక ఊరు చేరడం ఎలాగా అని ఆలోచిస్తూండగా, వెంకయ్యదాసు చెప్పు బాగు చేసిన జమీందారు సేవకులు ఇద్దరు అక్కడికివచ్చి వాళ్ళను గుర్తించి, "మీరు ఇక్కడున్నారా? మీ కోసమే వెతుకుతున్నాం. జమీందారు గారు రమ్మంటున్నారు, రండి," అంటూ వాళ్ళను జమీందారు వద్దకు వెంటబెట్టుకుని వెళ్ళారు.

"బంధువు మరణించడంతో, మీ సంగతి మరిచి వెళ్ళిపోయాను. ఇంతకూ మీది ఏ ఊరు? స్వామి దర్శనానికి ఎంత దూరం నుంచి వచ్చారేంటి?" అని పరామర్శించాడు జమీందారు వాళ్ళను ఆప్యాయంగా.

వెంకయ్యదాసు దంపతులు తమ చిరకాల వాంఛతీరడం గురించి వివరంగా చెప్పారు. అంతా విన్న జమీందారు, "చాలీ చాలని డబ్బుతో తిరుమలేశుని దర్శనం కోసం ఇంత దూరం వచ్చారన్న మాట! మీ భక్తి మెచ్చ తగింది. స్వామి దర్శనానికి బయలుదేరినప్పుడు కూడా వృత్తి మీది భక్తితో పనిముట్లను వెంట తెచ్చుకున్న నువ్వు ప్రత్యేకంగా మెచ్చతగినవాడివి వెంకయ్యా. వృత్తి మీది భక్తి, దైవభక్తితో సమానం కదా! నీలాంటి వాడికి మంచి భవిష్యత్తు ఉంటుంది. నీ వృత్తిని అభివృద్ధి చేసుకోవడానికి కావలసిన పెట్టుబడిని నేను ఇస్తాను," అని వెంకయ్యదాసును మెచ్చుకుని, కొంత డబ్బుతో పాటు విలువైన కానుకలిచ్చి, భోజనం పెట్టి వాళ్ళను సాగనంపాడు.

స్వగ్రామానికి తిరిగివెళ్ళిన వెంకయ్యదాసు దంపతులు జమీందారు ఇచ్చిన డబ్బు పెట్టుబడిగా చిన్న బడ్డీని, మరికొన్ని పరికరాలను కొనుక్కున్నారు. నాణ్యమైన చెప్పులు తయారు చేసి అమ్మడం మొదలు పెట్టడంతో వాళ్ళ ఆదాయం కూడా పెరిగింది. చిన్నమ్మ, "చూశారా, ఆ స్వామి మహిమ! ఆయన మనల్ని తనవద్దకు రప్పించుకుని, మీ వృత్తి మీది భక్తికి కానుకగా మనకెన్ని సౌకర్యాలు సమకూర్చాడో," అన్నది భక్తితో.

వెంకయ్యదాసు భార్య మాటలను ఆమోదిస్తున్నట్టు సంతోషంగా చేతులు జోడించి, దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.



నాస్తికుడి కోపం

ఒక గ్రావు ంలో శివరావు య్య అనేకర్ర త్ర గట్టిన నాస్తికుత్ర ండేవాత్ర . ఆయ్ర నధాన్య వ్యాపారం, వడ్డీ వ్యాపారాల్లాంటివి చేసీ ల ^లార్జించాత్ర . క్రవు ంగా వార్థక్య దశ వచ్చింది. ఆరోగ్యం ీణించ సాగింది. ఆ దశలో ఆయన పరిచయస్థులు కొందరు, ''ఇకనైనా నీ నాస్తికత్వాన్ని పక్కన పేట్టి, దైవభక్తి అలవరుచుకుని, పరలోకంలో సుఖపడేందుకు ప్రయత్నించు!'' అని సిలహాలివ్వ సాగార్ర .

బాగా ఆలోచించి చూ డగా శివరావు య్య కు, వాళ్ళ సిలహాల్లో ఏదో సిత్యం దాగివున్నదని పీంచింది. ''ఇహింలో స్రి ఖపిడ్డాన్ర , ఇక పిరం అనేది మూటే ఏ బాదర బంధీ లేకుండా అక్కడా స్రి ఖపిడవచ్చ్ర!'' అన్ర కుంటూ దేవాలయ్ర పై జారి కేశవయ్ర కోసిం బయ్ర ల్దేరాత్ర .

కేశవయ్ర వూ వ్రూ ల్ర ఆలయ్ర పై జారేకాక, ఎన్నో ఆధ్యాత్మిక, ధార్మిక విషియూ లెరిగిన పిండిత్ర త్ర . శివరావు య్య ఆలయూ నికి వచ్చిన సివ్ర య్ర ంలో అయ్ర న, ఆలయ్ర ం వ్ర ంధ్ర న్న అర్ర గ్ర వీ ద కూర్చ్రని ఏదో గ్రంథం చద్ర వుతుంట్ర న్నాత్ర .

శివరావు య్య, ఆయ్ర న్ని సివీ పించి నవ్ర స్కిరించగానే ఆశ్చర్యపొతూ , ''ఏం, దారి తప్పి ఇట్ర రాలేద్ర కదా?'' అంటూ కేశవయ్ర నవ్వాత్ర .

శివరావు య్య తను వచ్చిన పని గురించి చెప్పాడు. అది విని కేశవయ్య ఆశ్చర్యపోతూ, ''అలాగా! వ్ర రి, వ్యాపారంలో రావలసీన బాకీలూ , తీర్చవలసీన అప్పిలూ -అన్నీ సిరిదిద్ద్రకున్నావా?'' అని అడిగాత్ర .

అంద్ర కు శివరావు య్య కోపింగా, ''తీరిక లేకున్నా నేన్ర వీ న్ర ంచి భక్తీ, ఆధ్యాత్మిక విషియూ లూ తెలుసుకుందామని వచ్చాను. మీరేమో వ్యాపార విషయాలు మాట్లాడుతూ నా విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారు?!'' అంటూ గిర్రున వెనుదిరిగాడు.





అరాజకం

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పరిపాలించే కాలంలో ఉత్తర పాంచాల దేశపు రాజధాని అయిన కాంపిల్య నగరానికి పాంచాలుడు రాజుగా ఉండేవాడు. ఆయన భోగలాలసుడూ, అవినీతిపరుడూ అయి, రాజ్యపరిపాలన విషయంలో కొంచెం కూడా శ్రద్ధ వహించలేదు. యథా రాజా, తథా ప్రజా అన్నట్టు, రాజును బట్టి మంత్రులు కూడా అవినీతిగా ప్రవర్తించసాగారు. ప్రజలపై పన్నుల భారం హెచ్చసాగింది. అరాజకం తల ఎత్తింది.

ఈ అరాజక స్థితిలో ప్రజల జీవితం తారుమారయింది. పగలు రాజభటుల పీడా, రాత్రి దొంగల పీడా హెచ్చిపోయింది. అందుచేత నగరవాసులు తమ ఇళ్ళకు తాళాలు పెట్టి, వాకిళ్ళకు ముళ్ళకంపలు అడ్డం పెట్టి, తమ భార్యాబిడ్డలతో అరణ్యానికి వెళ్ళి అక్కడ తలదాచుకోసాగారు. వాళ్ళు పగలల్లా అడవిలో గడిపి, అర్ధరాత్రివేళ తమ ఇళ్ళకు వస్తూండేవారు.

ఈ సమయంలో బోధిసత్వుడు నగరం వెలుపల ఉండే ఒక తిందుక వృక్షానికి అధిష్ఠాన దేవతగా జన్మించాడు. రాజు ఆ వృక్షానికి ఏటా పూజలు జరిపి, దాని కింద వెయ్యి మూడలు ఖర్చు చేసేవాడు. "అయ్యో, నన్ను ఇంత శ్రద్ధాభక్తులతో ఆరాధించే ఈ రాజు అవివేకంవల్ల తన దేశానికి అరాజకం తెచ్చిపెట్టుకుంటున్నాడు. ఇతనికి సరి అయిన ఉపదేశం చెయ్యటానికి నేను తప్ప ఇంకెవరూ లేరు!" అనుకున్నాడు తిందుకదేవుడు.

ఆయన ఒక రాత్రి నిద్రిస్తున్న రాజుకు ప్రత్యక్షమై "రాజా, నేను తిందుకదేవుణ్ణి. నీకు సరి అయిన బోధ చెయ్య వచ్చాను!" అన్నాడు.

"ఏమిటా బోధ?" అని రాజు భక్తిపూర్వకంగా అడిగాడు.

"రాజా, నీ రాజ్యం నాశనమై పోతున్నది. అశ్రద్ధగా పరిపాలించే రాజు ఈ లోకంలో తన రాజ్యాన్ని పోగొట్టుకుని కడగండ్లపాలై పర



లోకంలో నరకం అనుభవిస్తావు," అన్నాడు తిండుకదేముడు.

"దేవా, నేనిప్పుడేం చెయ్యాలి?" అని అడిగాడు రాజు.

"ఇప్పటికైనా నీ రాజ్య పరిపాలన విషయాలను నీవే స్వయంగా చూసుకుని అరాజకాన్ని తొలగించి, రాజ్యాన్ని కాపాడుకో!" అని తిండుకదేముడు అదృశ్యుడయ్యాడు.

రాజుకు జ్ఞానోదయమయింది. ఆయన తన రాజ్యం ఎలా ఉన్నదీ స్వయంగా చూడటానికి నిశ్చయించుకున్నాడు. మర్నాడు ఉదయమే ఆయన తన మంత్రులను పిలిచి రాచకార్యాలు చూస్తూ ఉండమని నియోగించి, తన పురోహితుణ్ణి వెంటబెట్టుకుని, తూర్పుద్వారం గుండా నగరం దాటి మారువేషంతో బయలుదేరాడు.

నగరం వెలుపల ఒక ఇంటి ముందు వృద్ధుడొకడు కనిపించాడు. ఆయన ఇల్లు తాళం పెట్టి, ఇంటి చుట్టూ ముళ్ళకంపి పెట్టి భార్యాబిడ్డలతో అడవికి పారిపోయాడు. చీకటి పడగానే ఆయన తన ఇంటికి తిరిగివచ్చి, వాకిలి తీయబోతూండగా కాలిలో ఒక ముల్లు గుచ్చుకున్నది. వెంటనే ఆయన నేలపై చతికిలబడి, కాలిలో గుచ్చుకున్న ముల్లును తీస్తూ, "నా అరికాలిలో ఈ ముల్లు గుచ్చుకున్నట్టే పాంచాల రాజుకు యుద్ధంలో బాణం గుచ్చుకొను గాక!" అని తిట్టుకున్నాడు.

ఈ తిట్టు విని రాజపురోహితుడు ఆ వృద్ధుణ్ణి సమీపించి, "అయ్యా, తమరు వృద్ధులు. కన్ను సరిగా కనిపించక మీరు ముల్లు తొక్కితే అది రాజుగారి దోషం ఎలా అయింది?" అని అడిగాడు.

"రాజు అవినీతిపరుడైనందు చేతనే అధికారులు దుష్టులైనారు. పగలు రాజభటుల బాధా, రాత్రి దొంగల బాధా భరించలేక ప్రజలు ఇళ్ళకు ముళ్ళకంపలు అడ్డం పెట్టి, భార్యా బిడ్డలతో అడవికి పారిపోతున్నారు. లేకపోతే నా కాలిలో ఈ ముల్లు విరగవలసిన పనేమిటి?" అన్నాడు వృద్ధుడు.


రాజూ, పురోహితుడూ ఇంకొక గ్రామానికి వెళ్ళారు. అక్కడ వారికొక స్త్రీ కనిపించింది. ఆమెకు యుక్తవయసు వచ్చి ఇంకా పెళ్ళిగాని కుమార్తెలు ఇద్దరున్నారు. వారిని అడవికి తీసుకుపోవటం ఇష్టంలేక ఆమె తన ఇంటనే దాచిమూచి, ఇంటికి కావలసిన కట్టెలూ, ఆకులూ తానే తెస్తూవుండేది. ఇప్పుడామె ఏవో ఆకులు కొయ్యటానికి ఒక చెట్టెక్కి దానిపైనుంచి కిందపడి, "ఈ రాజు చచ్చిపోను! వీడు బతికుండగా కన్యలకు పెళ్ళిగీత కూడా లేదు!" అన్నది.

ఈ మాటలు విని పురోహితుడు ఆమెను సమీపించి, "బుద్ధిహీనురాలా, రాజ్యంలో ఉండే ప్రతి కన్యకూ భర్తను వెతకటమే రాజుగారి పనా?" అన్నాడు.

"పగలు రాజభటుల భయం, రాత్రి దొంగల భయం. కన్యలకు భర్తలెలా దొరుకుతారు?" అన్నదా స్త్రీ.

రాజూ, పురోహితుడూ అక్కడినుండి బయలుదేరి ఇంకా ముందుకు వెళ్ళారు.

ఒక పొలాన్ని దున్నుతూ ఒక రైతు వారి కంటపడ్డాడు. అతను దున్నుతూ ఉండగానే నాగలికర్రు గుచ్చుకుని ఒక ఎద్దు పడిపోయింది. వెంటనే ఆ రైతు పట్టలేని కోపంతో, "ఈ పాంచాల రాజు గుండెలో బల్లెం గుచ్చు



కుని ఇలాగే పడిపోరాదా? మా కష్టాలు తీరుతాయి!" అన్నాడు.

పురోహితుడు రైతుతో, "ఏమోయ్! నీ అశ్రద్ధవల్ల ఎద్దుకు దెబ్బ తగిలి పడిపోతే అందులో రాజుగారి తప్పేమిటి?" అన్నాడు.

"రాజుగారి తప్పు కాకపోతే ఎవరి తప్పు? పాలకులు దుర్మార్గులయితే బక్కవాళ్ళేం బతుకుతారు? పగలు రాజభటుల భయం, రాత్రి దొంగల భయం. నా భార్య, నా కోసం వండి తెచ్చిన కూడు బలవంతంగా లాక్కుని దుర్మార్గులు మెక్కేశారు. మళ్ళీ వండి ఎప్పుడు తెస్తుందా అని నేను నోరు తెరుచుకు చూస్తుండటం మూలాన బంగారంవంటి ఎద్దు కాస్తా దెబ్బ తిని పడిపోయింది!" అన్నాడు రైతు.

అక్కడి నుంచి బయలుదేరి రాజూ, పురోహితుడూ తమ రాజధానికి పోసాగారు. దారిలో వారికొక దృశ్యం కనిపించింది. ఒక మడుగులో ఉన్న కప్పలను, బతికి ఉండగానే కాకులు పొడుచుకు తింటున్నాయి.


ఆ కప్పలలో ఒకటి క్రోధావేశంతో, "ఈ కాకులు మమ్మల్ని ఎలా బతికి ఉండగానే పీక్కు తింటున్నాయో అలాగే పాంచాల రాజునూ, అతని సంతానాన్నీ శత్రువులు పీక్కు తిందురు గాక!" అన్నది.

"ఓసీ మతిమాలిన కప్పా! మమ్మల్ని పీక్కుతినే కాకుల్ని ఏమీ అనలేక రాజుగారికి శాపనార్థాలు పెడుతున్నావా?" అన్నాడు పురోహితుడు కప్పతో.

దానికి కప్ప, "రాజుగారిని తృప్తి చెయ్యటానికి పురోహితుడు అలాగే అడుగుతాడు, అందులో ఆశ్చర్యంలేదు. కాని దేశంలో కాకబలులు కూడా కరువై పోబట్టేగదా కాకులకు బతికున్న కప్పల్ని పీక్కుతినే దుస్థితి పట్టింది. అటువంటి రాజు ధ్వస్తమైతే మేలు!" అన్నది.

అది విని రాజు, "నన్ను కప్పలు కూడా శపిస్తున్నాయి. ఇక లాభం లేదు. మనం నగరానికి తిరిగివెళ్ళి, ఈ అరాజకాన్ని తుదముట్టించుదాం!" అన్నాడు.

ఆ ప్రకారమే ఆయన రాజ్యపాలనలో శ్రద్ధ చూపి, లోపాలను సవరణ చేసి, ప్రజలకు శాంతిసౌఖ్యాలు కలిగేలాగ చాలాకాలం పరిపాలన సాగించాడు.





రామాయణం

విశ్వామిత్రుడు పుష్కరంలో చేసిన తపస్సుకు మెచ్చి ఒకనాడు బ్రహ్మ ప్రత్యక్షమై ఆయనకు ఋషి అనే బిరుదు ఇచ్చాడు.

దానికికూడా తృప్తిపడక విశ్వామిత్రుడు మరింత దీర్ఘంగా తపస్సు సాగించాడు. ఈ సమయంలో ఆయనకు ఒకనాడు ఒక తీర్థంలో స్నానం చేస్తున్న మేనక అనే అప్సరస కనిపించి మనస్సు చలించింది. ఆయన తన తపస్సు విడిచిపెట్టి మేనకను తన ఆశ్రమానికి పిలుచుకుపోయి, ఆమెతో పదేళ్ళు సుఖంగా గడిపాడు.


ఆ తరవాత ఆయనకు తన పొరపాటు తెలిసివచ్చింది. తన తపస్సు భంగం చెయ్యటానికి దేవతలు మేనకను పంపారేమో అనుకున్నాడు. ఆయనలో మార్పు గమనించి, తనను శపిస్తాడేమోనని మేనక భయపడింది. కాని విశ్వామిత్రుడామెను ఏమీ అనక, "ఇందులో నీ తప్పేమీ లేదు, తప్పంతా నాదే. ఇక నీవు వెళ్ళిపో!" అన్నాడు.

ఆ తరవాత ఆయన ఉత్తర దిక్కుగా బయలుదేరి హిమాలయాలలో కౌశికీ నదీ తీరాన నివసిస్తూ, మహాదారుణమైన తపస్సు చేశాడు. చివరకు బ్రహ్మతో సహా పిలు మరు దేవతలు వచ్చి ఆయనకు మహర్షి అనే బిరుదు నిచ్చారు.

విశ్వామిత్రుడు బ్రహ్మను, "ఇప్పుడు నేను ఇంద్రియాలను జయించినవాణ్ణేనా?" అని అడిగాడు.

"ఇంకా నీవు జితేంద్రియుడవు కావు" అన్నాడు బ్రహ్మ.

జితేంద్రియుడు కావాలనే ఆశతో విశ్వామిత్రుడు వాయుభక్షణ చేస్తూ మహాఘోర



మైన తపస్సు చేశాడు. ఈ తపస్సు చూసి చాలా దేవతలకూ, ఇంద్రుడికీ భయం పుట్టింది.

ఇంద్రుడు రంభను పిలిచి, ''నీవు వెళ్ళి విశ్వామిత్రుడి తపస్సు భంగం చెయ్యాలి. మన్మథుణ్ణి వెంటబెట్టుకుని నేనుకూడా నీకు తోడు వచ్చి, కోయిల రూపం ధరించి కూస్తాను,'' అన్నాడు. రంభ భయపడుతూనే అందుకు ఒప్పుకున్నది.

విశ్వామిత్రుడు తపస్సులో ఉండగా కోయిలకూత వినిపించింది. కళ్ళు తెరిచేసరికి ఎదురుగా రంభ కనిపించింది. ఇదంతా దేవతల పన్నాగమని తెలుసుకుని ఆయన రంభను రాయి కమ్మని శపించాడు. ఇంద్రుడూ మన్మథుడూ పారిపోయారు.

మరుక్షణమే ఆయన, ''అయ్యో, ఎందుకు శపించాను? కోపాన్ని ఎందుకు నిగ్రహించుకోలేకపోయాను?'' అని పశ్చాత్తాపపడ్డాడు. ఎవరేమి చేసినా కోపపడరాదని ఆయన తీర్మానించుకున్నాడు. తపశ్శక్తిచేత బ్రాహ్మణత్వం సాధించితీరాలని నిశ్చయించుకున్నాడు.

ఈ ఉద్దేశంతో ఆయన ఉత్తరాన్ని విడిచి తూర్పు దిక్కుకుపోయి, మౌనవ్రతం అవలంబించి, తపస్సు సాగించాడు. ఆ తపస్సు యొక్క వేడికి మూడు లోకాలూ దగ్ధమయ్యేటట్టు కనిపించింది. ఆ స్థితిలో ఎంతగానో భయపడిపోయిన దేవతలు బ్రహ్మ వద్దకు వెళ్ళి మొరపెట్టుకోగా, ఆయన వచ్చి విశ్వామిత్రుణ్ణి, ''బ్రహ్మర్షీ, నీకు బ్రాహ్మణత్వం వచ్చింది,'' అన్నాడు.

విశ్వామిత్రుడు చాలా సంతోషించి, 'నేను బ్రహ్మర్షినని వసిష్ఠుడు ఒప్పుకుంటేనే తృప్తిపడతాను,'' అన్నాడు. దేవతలు వసిష్ఠుణ్ణి ప్రార్థించి ఆయన చేత విశ్వామిత్రుడు బ్రహ్మర్షి అని ఒప్పించారు.

వసిష్ఠ విశ్వామిత్రులకు కలహంపోయి స్నేహం ఏర్పడింది.

ఈ విధంగా శతానందుడు విశ్వామిత్రుడి కథ పూర్తి చేసేసరికి అస్తమయమయింది. జనక మహారాజు విశ్వామిత్రుడి రాకకు తన సంతోషం తెలుపుకుని వెళ్ళిపోయాడు. మర్నాడు తెల్లవారగానే ఆయన విశ్వామిత్రుణ్ణీ, రామలక్ష్మణులనూ యజ్ఞశాలకు పిలిపించాడు.

జనకుడు తనవద్ద ఉండే ధనుస్సును గురించి విశ్వామిత్రుడికి చెప్పాడు. దక్షయజ్ఞం నాడు పరమశివుడు ఆ ధనుస్సు ఎత్తి దేవతలను


చంపిబోయ్యా ధు . చివరకు వారి మొర ఆల కించి, ఆ ప్రియు త్నం వూ ని, ఆ ధను మశ్రు దేవతలకే ఇచ్చేశాధు . దేవరాతు డనే వాడి కాలం న్పు ంచీ ఆ ధను మాజనకవు హారాజు వంశంలోనే ఉంటు న్నది. దాన్ని ఎవర్గూ ఎక్కు పేట్టలేర్పు ; కదిలించను కూడా లేర్పు .

ఒకప్పుధు జనకధు యు జ్ఞంకోసం భూ వు ధు న్నుత్తూ ఉండగా చాలు లో న్పు ంచి ఒక ఆడ శిశ్రు మాపైకి వచ్చింది. ఆమెకు సీత అని పేరు పేట్టు కుని, జనకుధు తన కుమార్తెలాగే పేంచు త్తూ వస్తున్నాధు . శివధను మశ్రు ఎక్కు పేట్టినవారికి సీత నిచ్చి పెళ్ళి చెయ్యటానికి ఆయు న నిశ్చ్యు ంచాడు . ఆ సింగతి తెలిసీ ఎందరో రాజకువూ ర్గ లు వచ్చి, ఆ ధను మశ్రు ఎక్కుపేట్టలేకపొయ్యా ర్పు .

చివరకు ఈ ఓడిపోయిన రాజులు ఏకమై దండెత్తి వచ్చి ఒక ఏడాదిపాటు వు థిలకు వు ట్టడివేశార్పు . జనకుడు ఏమి చెయ్యటా నికీ శక్తిలేక దేవతలను ప్రార్థించగా వార్పు సైనలను పింపీ, నగరాన్ని వు ట్టడించినరాజ కువూ ర్గ లను పారదోలార్పు .

ఈ వ త్తాంతం విన్నవీ దట విశ్వావి త్ర ధ జనకుడితో, ఆ ధను మశ్రు రావు ు డికి చూ పి వు న్నాడు . దాన్ని తీసి కురావటానికి జన కుధు వు న్పు షి లను నగరంలోకి పింపాధు . ఎనివు ది చక్రాలు గల ఇనప పెట్టిలో ఉండే ఆ శివధను మశ్రు నగరం న్పు ంచి యు జ్ఞశాల వద్దకు తెచ్చార్పు .

''దీన్ని ఎత్తటానికీ, ఎక్కు పేట్టటానికీ నాకు శక్తి ఉందేమో చూస్తాను,'' అంటూ రావు ుధ పెట్టెతెరిచి, ధనువును మధ్య భాగం



పిట్టి పైకెత్తి, అవలీలగా తాడు తగిలించాడు. దానికి అతను బాణం పేట్టటానికి ప్రియు త్నిం చగా అది ఉర్పు వు లాంటి పేళపేళారావంతో నడివు ికి విరిగి పొయ్యు ంది. అందర్గూ నిర్ఘాంత పొయ్యా ర్పు . జనకుడు పరమానందం చెంది, ''నెతను శౌర్య వంతు డికే ఇవ్వాలను కున్నాను . ఇప్పిటికి నా ఆశయు ం ఈడేరను న్నది. ఈ కుర్రవాధ నెతకు అర్హ్ధ ధు . వీరిద్దరి వివాహిం విషియు ం ఇప్పుడే అయోధ్యకు కబు ర్పు చేస్తాను ,'' అన్నాధు .

జనకుడి ధూ తలు వ్గూ ధు రోజులు ప్రియా ణం చేసీ, నాల్గు గోరోజు ఉదయూ నికి అయోధ్య చేరి, దశరథు డితో శివధను ర్భంగ వ త్తాంతం చెప్పి, సీతారాముల వివాహానికి తరలిరవు ్మని కోరార్పు .

దశరథు ధు ఆవార్తవిని ఎంతగానో సింతో షించి తన వు ంత్రు లతో సింప్రితించి, జనక



మహారాజుతో సంబంధం ఉచితమని తెలుసుకున్నాడు. వసిష్ఠ, వామదేవ, జాబాలి, కాశ్యప, మార్కండేయాదులను ముందుగా ప్రయాణం చేసి, తాను తన బలగంతో వెనకగా ప్రయాణమై, నాలుగో రోజుకు దశరథుడు జనకుడి యజ్ఞశాల చేరాడు.

అప్పటికి యజ్ఞం పరిసమాప్తి అయింది. సీతను పెళ్ళికూతుర్ని చేశారు కూడా. జనకుడూ, దశరథుడూ ఒకచోట చేరారు. జనకుడి వెంట ఆయన తమ్ముడు కుశధ్వజుడు కూడా ఉన్నాడు. దశరథుడి తరఫున వసిష్ఠుడు జనకుడితో దశరథుడి వంశావళి అంతా సమగ్రంగా చెప్పాడు. తరవాత జనకుడు తన వంశావళిని తానే దశరథుడికి తెలుపుకున్నాడు.

రెండూ గొప్ప వంశాలు. వియ్యం పొందదగినవి. జనకమహారాజుకు సీత గాక ఊర్మిళ అనే కుమార్తె ఉన్నది. ఆయన తమ్ముడు కుశధ్వజుడికి మాండవి, శ్రుతకీర్తి అని ఇద్దరు కూతుళ్ళున్నారు. సీతారాముల వివాహ ముహూర్తానికే లక్ష్మణుడికి ఊర్మిళనూ, భరతుడికి మాండవినీ, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినీ ఇచ్చి చేస్తే బాగుంటుందని జనకుడు సూచించాడు. ఉత్తర ఫల్గునీ నక్షత్రంలో ముహూర్తం నిశ్చయమయింది.

పెళ్ళికి ముందే దశరథుడు నాలుగు లక్షల గోవులను దానం చేశాడు. ఆ రోజునే భరతుడి మేనమామ అయిన యుధాజిత్తు కూడా మిథిలకు వచ్చాడు. అగ్నిసాక్షిగా నలుగురి వివాహాలూ జరిగిపోయాయి.

దశరథుడి కొడుకులు నలుగురూ తమ భార్యలను వెంటబెట్టుకుని తమ విడిదికి వచ్చేశారు.

పెళ్ళి కాగానే విశ్వామిత్రుడు తనదారిన తాను హిమాలయానికి వెళ్ళిపోయాడు. దశరథుడు కూడా తన బలగంతో అయోధ్యకు బయలుదేరాడు. అలా వారంతా ప్రయాణం చేస్తుండగా దారిలో అకస్మాత్తుగా చీకటి కమ్మింది. ధూళి లేచింది. పెనుగాలి వీచింది. అదే సమయంలో ప్రళయకాల రుద్రుడి లాగా పరశురాముడు వారికి ఎదురు వచ్చాడు. ఆయన భుజాన గండ్రగొడ్డలీ, చేతిలో కాంతివంతమైన ధనుర్బాణాలూ ఉన్నాయి. ఆయన రాముడితో, "ఓ రామా, నీవు శివుడి విల్లు విరిచావట, విన్నాను. చాలా ప్రజ్ఞగలవాడవు. దానికన్న శక్తివంతమైన ఈ విష్ణుధనువు ఎక్కుపెట్టగలవేమో చూడు. అంతశక్తి నీకున్నట్టయితే నాతో ద్వంద్వయుద్ధం చేద్దువుగాని!" అన్నాడు.

పరశురాముడు రాముడితో విష్ణుధనువు గురించి ఇలా చెప్పాడు: దీనినికూడా విశ్వకర్మ స్వయంగా నిర్మించాడు. శివుడి విల్లు లాగే ఇదీ ధనుస్సులలో శ్రేష్ఠమైనది. దీనిని దేవతలు విష్ణువుకు ఇచ్చారు. శివవిష్ణువుల బలాబలాలు తెలుసుకునేటందుకు వారు బ్రహ్మ ద్వారా ఇద్దరికీ కలహం పెట్టించారు. ఇద్దరికీ చెరొక గొప్ప విల్లూ ఉన్నది. వారు మహా భయంకరమైన యుద్ధం చేశారు. ఆ యుద్ధంలో విష్ణువుదే పైచెయ్యి అయింది. శివకేశవులలో కేశవుడే ఎక్కువని దేవతలు



గ్రహించి, యుద్ధం మానవలసిందిగా ఇద్దరు దేవతలనూ ప్రార్థించారు. తనకన్న విష్ణు మహిమ ఎక్కువగా నిర్ణయం జరిగినందుకు శివుడు ఆగ్రహించి, తన ధనుస్సునూ, బాణాలనూ విదేహదేశపురాజైన దేవరాతుడికిచ్చేశాడు. విష్ణు మాతన ధనుస్సును భృగువంశంవాడైన ఋచీకుడి వద్ద దాచి పెట్టాడు. అది ఋచీకుడి కొడుకైన జమదగ్నికీ, ఆయన కొడుకైన పరశురాముడికీ సంక్రమించింది.

దశరథుడు భయంతో వణికిపోతూ, పరశురాముడి కాళ్ళపై పడి, "స్వామీ, ఇరవైఒక్క సారి క్షత్రియులను నాశనంచేసి, అస్త్రం పట్టనని ఇంద్రుడి వద్ద ప్రతిజ్ఞచేశావు. ఈనా కొడుకును కాపాడు. లేకపోతే మేమంతా నాశనమైపోతాం," అన్నాడు.

పరశురాముడు ఆయన మాటలు పెడచెవి పెట్టాడు. రాముడికి మండిపోయింది. అతను పరశురాముడి నుంచి విష్ణు ధనుస్సును తీసుకుని, అవలీలగా వంచి ఎక్కుపెట్టి, బాణం సంధించి, "ఓ బ్రాహ్మణా, ఈ బాణంతో నీ ప్రాణం తీయగలను. కాని బ్రాహ్మణహత్య నాకిష్టంలేదు. అందుచేత దీనితో నీ కాళ్ళ విరగగొట్టమన్నావా? నీ మహాతపస్సు చేసిన ఉత్తమ లోకాలు ధ్వంసం చెయ్యమన్నావా?" అని అడిగాడు.

పరశురాముడు నిర్వీర్యుడైపోయి తన ఉత్తమ లోకాలను పోగొట్టుకోవటానికి సిద్ధపడ్డాడు. రాముడు బాణం వదిలాడు. తరవాత పరశురాముడు మహేంద్రగిరికి వెళ్ళిపోయాడు. రాముడు మూర్ఛపోయిన తన తండ్రిని లేపిన అనంతరం అందరూ అయోధ్యకు వచ్చేశారు.

కొద్దిరోజులు గడిచాయి. యుధాజిత్తు తన మేనల్లుడైన భరతుణ్ణి తన ఇంటికి తీసుకుపోతానన్నాడు. ఇందుకు దశరథుడు సమ్మతించాడు. భరతుడు శత్రుఘ్నుణ్ణి వెంటబెట్టుకుని తన మేనమామ వెంట వెళ్ళిపోయాడు.

సీతారాములు అన్యోన్యానురాగంతో దాంపత్య జీవితం గడుపుతున్నారు. వారు తమ అనురాగాన్ని పైకి చూపకపోయినా ఒకరి మనసు ఒకరు బాగా అర్థం చేసుకుంటున్నారు. రాముడు రాచకార్యాలలో తండ్రికి సహాయపడుతున్నాడు. రోజులు సుఖంగా వెళ్ళిపోతున్నాయి.

(బాలకాండ సమాప్తం)





రాకుమారి లవంగలత

తూర్పు సముద్రంలో ఉన్న స్వర్ణద్వీపపు రాజు ధీమాన్ కుమార్తె లవంగలత చాలా చక్కనిదే గాక నృత్యమూ, సంగీతమూ, చిత్రలేఖనమూ, ఇంద్రజాలమూ మొదలైన అనేక విద్యలలో ప్రవీణురాలు కూడానూ. ఆమెకు యుక్తవయసు వచ్చేసరికి ఆమె వివాహం ధీమానుకు పెద్ద సమస్య అయి కూర్చున్నది.

అయిన లవంగలతకు స్వయంవరం ఏర్పాటు చేశాడు. దానికి అనేక దేశాల నుంచి రాజులూ, రాజకుమారులూ వచ్చారు గాని, లవంగలత వారిలో ఎవరినీ వరించలేదు. అది చూసి ధీమాన ఆశ్చర్యపడి, "ఇంతమందిలోనూ నీకు ఒక్కడూ నచ్చలేదా?" అన్నాడు.

ఆమె సిగ్గుపడుతూ, "రత్నద్వీపు రాజు శశాంకుడు చాలా అందగాడనీ, తెలివిగలవాడనీ, ధీరుడనీ చెబుతారు. నాకు అతనే తగిన భర్త అని భావిస్తున్నాను," అన్నది.

"ఈ సంగతి ముందే చెప్పావుకావేం?" అని రాజు తన మంత్రితో సంప్రతించాడు.

"స్వర్ణద్వీపం నుంచి రత్నద్వీపానికి సముద్రం మీద వెళ్ళి రావటానికి మూడు నెలలు పట్టుతుంది. పెళ్ళి గురించి శశాంకుడి అభిప్రాయం తెలుసుకునేటందుకు మనం ఒక దూతను పంపుదాం. అతని వెంట లవంగలత చిత్రపటమూ, కానుకలూ పంపితే, శశాంకుడి అభిప్రాయం మనకు త్వరగా తెలుస్తుంది," అని మంత్రి సలహా ఇచ్చాడు.

మంత్రి చెప్పినట్టుగానే ధీమాన్ తరపున ఒక మనిషి తగిన కానుకలతో సహా రత్నద్వీపానికి బయలుదేరి వెళ్ళాడు. అతను బయలుదేరిన మూడో రోజులకు సాముద్రాలు వార్త తెచ్చారు. ఆ వార్త ఏమంటే, శశాంకుడు రాచకార్యాలలో మునిగి తేలుతూ ఉండటం చేత అతను స్వర్ణద్వీపానికి రావటం సాధ్యం కాదు; అందుచేత, లవంగలతే రత్నద్వీపం వచ్చే పక్షంలో నిర్ణయం జరగవచ్చు.

వధువును పెళ్ళికొడుకు ఇంటికి పంపటం సంప్రదాయ విరుద్ధమే అయినప్పటికీ,



ధీవూ ,న తన కుమార్తె కోసం అలా చెయ్య టానికి సీద్ధపిడ్డాదు . అయు న లవంగలత ప్రియూ ణం కోసం ఒక పేద్ద నౌకను అయు త్తం చేసీ, దాని నిండా వెలలేని కానుకలు నింపి, లవంగలత వెంట తన పురోహితు ణ్ణి కూడా రత్నద్వీపానికి పింపాదు .


ప్రియూ ణం ప్రశాంతంగా సాగింది. నెల దాటిపొర్రు ంది. రత్నద్వీపం ఇంకెంతో దూ రంలో లేదు . ఇంతలో ఒకరాత్రి ఈ నౌకను సివు ద్రమిదొంగల పిడవలు చ ట్టువు ట్టారు . స్వర్ణద్వీపిమిభటు లు సాహసింతోనే పొరా డినా లాభం లేకపొర్రు ంది. యు ద్ధంలో సీద్ధ హిస్తు లైన సివు ద్రమిదొంగలు నౌక వీ దికి ఎక్కి రాసాగారు .

లవంగలత రాను న్న అపాయు ం గ్రహించి, గబగబా తన శరీరవు ంతా నల్లరంగు పై సిు కున్నది; తన నిదు పేసవెంట్రు కలను పొట్టిగా కత్తిరించు కున్నది. అమె పూసుకున్న నల్ల రంగు పిదిూను రోజులదాకా వదలదు . తర వాత ఆమె తన దుస్తులు విప్పేసి, నావికుల దు స్తులు ధరించింది. రాజగు రు మతో బాటు ఆమె తాళ్ళగుట్టల వెనక దాక్కుని ఉండగా, సివు ద్రమిదొంగలు నౌకను తాపెగా కొల్లగొట్టి, నౌక వు ంచి తవు పిడవలలోకి దిగిపొతూ , నౌక దిగు వ భాగంలో బొక్క పెట్టి మరీ వెళ్ళారు. నౌక సివు ద్రంలో వు నిగిపొసాగింది.

నౌక వీ ద ఒక చిన్న తెప్ప ఉన్నది. నౌకలో వారంతా చచ్చిసప్పిటికీ, ఇద్దరు నావికులు స్పృహ లేని స్థితిలో బతికి ఉన్నారు . వారికి స్పృహ తెప్పించి, వారితోసిహా లవంగలతా, రాజపిురోహితు డూ ఆ తెప్ప పిడవలో ఎక్కి కూర్చున్నారు . నౌక పూర్తిగా వు నిగిపొర్రు నాక, ఆ తెప్ప పిడవ సివు ద్రం వీ ద తేలింది. నావికులు దాన్ని నడు పిుతూ , వూ డు రోజుల అనంతరం రత్నద్వీపిం చేరారు .

లవంగలత రాజగు రు మతూ , ఇద్దరు నావి కులనూ వెంటబెట్టుకుని రాజధానికి పోతూం డగా దారిలో రాజుగారి బట్టలు ఉతికే స్త్రీ తగిలి, వాళ్ళు వచ్చిన పిని తెలు సు కుని, పిని పూర్తి అయ్యేదాకా తన ఇంట ఉండవు ని ఆహ్వా నించింది. అందు కు లవంగలత ఒప్పుకున్నది.

ఆ రోజే రాజగు రు మశశాంకుణ్ణి కలు సు కుని, లవంగలత వచ్చినట్టు తెలిపాడు . శశాంకుడు అమె కోసం పల్లకీ పంపి, రాజ భవనానికి తెచ్చుకున్నాడు . రజకస్త్రీ లవంగ లతకు తన వద్ద ఉన్న వు ంచి బట్టలు ఇచ్చింది. వాటిని ధరించి లవంగలత శశాంకుణ్ణి చూ డ వచ్చింది. అమెను చూస్తూనే శశాంకుడు



విముఖుడయ్యాడు. రాజవంశంలో అంత నల్లని మనుషులు పుడతారంటే అతను నమ్మలేకపోయాడు. ఆమె ఎవరో మోసగత్తె అనుకుని ఆమెను అతను తిప్పి పంపేశాడు. లవంగలత నిస్పృహతో రజకస్త్రీ ఇంటికి తిరిగి వచ్చింది.

రజకస్త్రీ ఆమెకు ధైర్యం చెప్పింది. ఆ రజకస్త్రీకి మాలలు కట్టే మనిషి ఒకతె తెలుసు. ఆమె వద్ద జుట్టును శీఘ్రంగా పెంచే తైలం ఉన్నది. పదిహేను రోజులలో లవంగలత ఒంటి నలుపు పోగొట్టి, జుట్టు కూడా పెంచవచ్చు.

రాజభవనానికి మాలలు కట్టి పంపే సురమ అనే ఆ మనిషి లవంగలతకు పదిహేను రోజుల పాటు పోషణ చేసి, మామూలు మనిషిని చేసింది. కాని ఆమెను శశాంకుడి వద్దకు చేర్చేదెలా?

అందుకు ఒక మార్గం లవంగలతే అవలంబించింది. ఆమెకు మాలలు కట్టడంలో నేర్పు ఉన్నది. ఆమె శశాంకుడి కోసం ఒక మాల ప్రత్యేకంగా తయారు చేసి, సురమ ద్వారా పంపింది. దాన్ని చూసి శశాంకుడు ఆశ్చర్యపోయి, "ఇన్నేళ్ళూ నువ్వు ఏనాడూ ఇంత అందమైన మాల కట్టలేదు," అన్నాడు.

"ఇది నేను కట్టినది కాదు. ఒక వ్యక్తి ప్రత్యేకంగా తమ కోసం కట్టినది," అన్నది సురమ.

నాలుగు రోజులపాటు లవంగలత రకరకాల మాలలు కట్టి శశాంకుడి వద్దకు పంపింది.

"ఈ మాలలు కట్టే మనిషిని నా వద్దకు పంపగలవా? ఎలా కట్టేదీ చూడాలని ఉన్నది," అన్నాడు శశాంకుడు.

"మహారాజా, మీకు ఆశాభంగం తప్పదు. ఆమె ఒక పళ్ళెంలో పూలు తీసుకుని, మంత్రం చెప్పి, వాటి మీద ఊది, ఆ పూలను ఒక పాత్రలో పోసి, అందులో నుంచి మాలను పైకి తీస్తుంది. అలా తయారు చేసిన మాలలు కేవలం మీకేనట," అన్నది సురమ.

"చిత్రం! చాలా చిత్రం! ఆమెను ఒకసారి చూసి తీరాలి. ఆమెను ఒకరోజు తీసుకురాలేవా?" అన్నాడు శశాంకుడు.

సురమ ఇంటికి వెళ్ళి లవంగలతతో, "పాచిక పారింది," అని చెప్పింది.

లవంగలత కొన్ని జాజిపూలు తీసుకుని, అందులో సగం పూలతో సాధారణమైన దండ కట్టి, మిగిలినవి ఒక పళ్ళెంలో ఉంచింది. తరవాత ఆమె తాను గుచ్చిన దండ ఎడమ అరచేతిలో ఉంచి, దాని మీద, దండ కనిపించకుండా, పూల పళ్ళెం పెట్టుకుని,

రాజభవనానికి బయలు దేరింది. తాను పిల్ల కీలో రాజభవనానికి వెళ్ళినప్పుడు ధరించిన దుస్తులే ఇప్పుడూ ధరించింది.

ఈసారి లవంగలత కేసీ శశాంకుడు మెచ్చుకుంటున్నట్టు చూశాడు. ఆమె రాజ రీవిని కనబర్చస్తూ అతన్ని పరామర్శ చేసింది.

''పూలలు ఎలా తయారు చేస్తావో చూపించు,'' అన్నాడు శశాంకుడు.

''పూలలు సృష్టించే శక్తి నాలో లేదు. నా కోసం దేముడే పూలలను తయారు చేస్తాడు. అది కూడా నేను అమితంగా ప్రేమించే మనిషి కొరకు కోరితేనే!'' అన్నది లవంగలత.

''నా కోసం ఒక పూల తయారు చేయు లేవా?'' అని శశాంకుడి మంత్రి అడిగాడు.

''ప్రేమించాలి, అది సాధ్యం కాదు. దేముడికి నా మనసు తెలుసు. అయన నేను అధికంగా ప్రేమించే మనిషి కోసం తప్ప పూల సృష్టిం చడు,'' అన్నది లవంగలత.

''అంటే, నన్ను అధికంగా ప్రేమిస్తున్నా నంటావా?'' అన్నాడు శశాంకుడు.

''అది దైవనిర్ణయం, తప్పుతుందా?'' అన్నది లవంగలత.

''సరే, దైవనిర్ణయాన్ని రుజువు చెయ్యి,'' అన్నాడు శశాంకుడు.


లవంగలత తన ఎడమ చేతిలో ఉన్న పైలపిళ్ళెం అతనికి చూపించింది. అందులో గుచ్చని జాజిపూలు మాత్రమే ఉండటం అతను చూశాడు. లవంగలత శశాంకుణ్ణి అడిగి ఒక పెద్దవెండిపాత్రతెప్పించి, పిళ్ళెంలో ఉన్న విడిపూలు అందులో పోస్తూ, పిళ్ళెం అడుగున రహస్యంగా దాచిన పూల కూడా అందులోకి జారవిడిచింది.

తరవాత పాత్రలో విడిపూలతో బాటు దండ కూడా కనిపించింది. లవంగలత ఆ దండను పైకి తీసి, చప్పున శశాంకుడి మెడలో వేసింది. శశాంకుడు ఆమెను చూసి, ''చిత్తరువులో కన్న ఎంత అందంగా ఉన్నది!'' అనుకు న్నాడు.

''ఆ మిగిలిన పూల గతి ఏమిటి?'' అని అతను అడిగాడు.

''ఒక్క క్షణం ఆగితే నేను వాటిని దండగా గుచ్చుతాను,'' అన్నది సుందరి.

ఆమె గుచ్చిన దండను శశాంకుడు లవంగ లత మెడలో వేశాడు!



4

చిత్రాలు: గాంధి అయ్య

అజేయుడు గరుడుడు!

తన పట్టాభిషేకానికి ఆటంకం కలిగించడానికి
కోయలు ప్రయత్నిస్తున్నారని తెలియడంతో,
ఆదిత్యుడు వాళ్ళ పథక మేమిటో రహస్యంగా తెలుసుకురమ్మని
వీరబాహును పంపాడు. అతడు కోయలకు బందీ అయ్యాడని
కోయదంపతుల ద్వారా ఆదిత్యుడికి తెలియవచ్చింది.

ఆదిత్యుడు మామూలు దుస్తులు ధరించాడు. నొసటి బొట్టును తుడిచేశాడు.

నన్నెవరూ సులభంగా
గుర్తించకూడదు.

గరుడుడి విగ్రహం ముందు నిలబడి చేతులు జోడించి భక్తితో నమస్కరించాడు. విగ్రహం ముందున్న ఈకను తీసి కళ్ళకు అద్దుకున్నాడు.

దేవా!
రాజగురువు సలహాను
అతిక్రమించవలసిన
నిర్బంధం ఏర్పడింది.
నువ్వే నన్ను రక్షించాలి!

ఆదిత్యుడు భవనం వెలుపలికి వచ్చాడు.

అక్కడ సిద్ధంగా ఉన్న గుర్రాన్ని అధిరోహించాడు.
అంగరక్షకుడి కేసి తలపంకించి ముందుకు సాగాడు.

ఆదిత్యుడు శరవేగంతో వెళ్ళి సమాచార సేకరణ కోసం వీరబాహును పంపిన కోయగూడాన్ని చేరుకున్నాడు.


వీరబాహు జాడ ఎక్కడా కనిపించలేదు. కొండప్రాంతానికి వెళ్ళాడు. అక్కడ....
దూరంగా ఎవరినో ఒక చెట్టుకు బంధించారు. ఇద్దరు కాపలాకాస్తున్నారు.



ఆదిత్యుడు సద్దు చేయకుండా బంధించబడిన మనిషి దగ్గరకు వెళ్ళాడు. అతడి ఊహ నిజమయింది.
వీరబాహు! త్వరగా విడిపించాలి!


వీరబాహూ! నేను వచ్చాను. శబ్దం చేయకు!


నిన్ను బంధించిన వాళ్ళు వస్తున్నారు. త్వరగా నా గుర్రాన్ని ఎక్కి పారిపో! భటులను వెంటబెట్టుకుని రా!
తమరేం చేస్తారు, ప్రభూ!


అంతలో కోయభటులు ఆదిత్యుడి మీదికి వల విసిరి పట్టుకున్నారు.
ఎవరు నువ్వు? మేము చెట్టుకు కట్టేసిన రాజభవనం నుంచి వచ్చిన ఆ మనిషి ఎక్కడ?


కోయభటులు ఏవో ఆకులను బాగా నలిపి, ఆదిత్యుణ్ణి వాసన చూసేలా చేశారు.
ఇప్పుడు చూడు తమాషా!
నన్ను వదలండి.... వదలండి.


ఆదిత్యుడు స్పృహ తప్పి కింద పడిపోయాడు.
ఇప్పుడప్పుడే ఇతనికి స్పృహ రాదు.
మనం వెళ్ళి మన నాయకుణ్ణి పిలుచుకువద్దాం. మనం ఏం చేయాలో ఆయనే ఆజ్ఞాపిస్తాడు.

వీరబాహు గుర్రాలతో, అంగరక్షకులతో తిరిగివచ్చాడు.

ప్రభూ! తమరు క్షేమంగా ఉన్నారా? కోయలు మీకు ఎలాంటి హానీ చేయలేదుకదా? వాళ్ళిద్దరు ఏమయ్యారు?

వాళ్ళేదో ఆకులను నలిపి నాకు వాసన చూపారు. స్పృహ కోల్పోయాను. వాళ్ళు వచ్చేలోగా వెళ్ళిపోదాం, పదా!

రాజభవనాన్ని చేరుకున్నాక....

వీరబాహూ! ఇప్పుడు చెప్పు. ఏదైనా సమాచారం లభించిందా?

కొందరు కోయలు డేరా నిర్మిస్తూండడం చూశాను. వాళ్ళతో కలిసిపోయి వాళ్ళ మాటలను జాగ్రత్తగా విన్నాను. పట్టాభిషేకం అన్న మాట చెవిన పడగానే, "ఎవరి పట్టాభిషేకం?" అని అడిగాను ఏమీ ఎరగనివాడిలా.

ఆ తరువాత ఏం జరిగింది?

వాళ్ళల్లో ఒక్కడు హఠాత్తుగా నన్ను గుర్తించినట్టున్నాడు. "నువ్వు రాజభవనం నుంచి వచ్చినవాడివే కదా?" అంటూ నన్ను పట్టుకుని నానా ప్రశ్నలు వేశారు. నేను పరదేశిలా ఆ మాయకతను నటించాను. నా కళ్ళకు గంతలు కట్టి చాలా దూరం నడిపించుకుని వెళ్ళారు. అక్కడ నాకు సుపరిచితమైన కంఠస్వరం ఒకటి వినిపించింది.

ఎవరిదై ఉంటుంది? చెప్పగలవా?



బహుశా, రవీంద్రుదేవుడిదై ఉండాలి.


నా తలను తెగనరికి, ఆదిత్యుడి పట్టాభిషేకానికి కానుకగా పంపమని కోయలను ఆజ్ఞాపించాడు.
నేననుకున్నది కూడా నిజమే!


ఆ తరువాత యజ్ఞం చేసి, ఎవరికో పోయిన కాళ్ళు చేతులను తెప్పించిన అద్భుతం చెప్పుకోవడం కూడా విన్నాను... ప్రభూ, తమరు అనుమతిస్తే, వెళ్ళి మహారాజును దర్శించివస్తాను. అయితే, అన్ని వివరాలూ తెలియజేసి ఆయన మనశ్శాంతికి భంగం కలిగించను.
అయితే, అలాంటివేవీ జరక్కుండా మనం అడ్డుకోవాలి.


ఎవరికో పోయిన కాళ్ళు చేతులు రావడమా? అది నరేంద్రదేవుడికే అయిఉంటుంది!


అవును, వీరబాహూ! మహారాజుకూ, అరుణకూ వివరాలు తెలియనవసరం లేదు.


మరునాడు ఆదిత్యుడు మహారాజును చూడడానికి వెళ్ళాడు.
చేయవలసిన తతంగాల గురించి రాజగురువుసీకు గుర్తు చేశాడు కదా?
అంటే నా దుస్సాహసం గురించి వీళ్ళకు సొంతం తెలియదన్న మాట!


నువ్వు వీరబాహును కోయల నుంచి రక్షించావు. అయితే అది, ఎంతో అపాయకరమైనది ఆదిత్యా!
-(ఇంకా వుంది)

మనదేశపు సాంస్కృతిక ఉత్సవాలు

వైశాఖ పూర్ణిమ



బౌద్ధ మతానుయాయులకు వైశాఖ (ఏప్రిల్-మే) పూర్ణిమ పూ డు విధాలు గా ప్రాము ఖ్యతను సంతరించు కున్న ము ఖ్యమైన పవిత్ర పర్వదినం. గౌతమ బు ద్ధు డు ఆరోజే శు ద్ధోదనమ హారాజు కుమా రు డు గా లు ంబినీవనంలో జన్మించాడు. వైశాఖ పూ ర్ణిమ వేకువజాము నే బోధివృక్షం కింద ధ్యాననిమగ్నుడైన బుద్ధుడికి జ్ఞానోదయ ము య్యు ంది. ప్రపంచానికి జ్ఞానసు ధను అందించిన గౌతమ బు ద్ధు డు నిర్వాణం పొందింది కూడా వైశాఖ పూ ర్ణిమ నాడే కావడం మ రో విశేషం. అందు కే వైశాఖ పూ ర్ణిమ కు బు ద్ధపూ ర్ణిమ అనే సార్థకనామ ం ఏర్పడింది!

శ్రీలంక, మ యా న్మార్, థాయ్ లాండ్, టిబెట, చైనా, కొరియా , లావోస, వియ త్నాం, మ ంగోలియా , భూ టాన, కాంబోడియా , జపాన దేశాలలో బౌద్ధు లు అధిక సంఖ్యలో ఉన్నారు . అందు వల్ల మ నదేశం లోకన్నా ఆ దేశాలలోనే ఉత్సవ కోలాహ లం ఎక్కువగా కనిపిస్తుంది. మ నదేశంలోనూ బౌద్ధులు దీనిని ప్రశాంత ఆనందంతో జరుపుకుంటారు. తెల్లటి దుస్తులు ధరించి బౌద్ధ విహారాలకు వెళతారు. ఆరోజు అక్కడ నిత్యపూ జలతో పాటు పవిత్ర గ్రంథ పఠనం కూడా చేస్తారు . బీహార్‌లోని బు ద్ధగయ లో వైశాఖ పూ ర్ణిమ ఉత్సవాన్ని ఘనంగా జరు పుకుంటారు . బు ద్ధుడికి నీడనిచ్చిన బోధివ ృం ఇక్కడ ఇప్పటికీ ఉంది. దీనిపక్కనే మ హాబోధి ఆలయ ం ఉంది. ఆలయ ప్రాంగణాన్ని రంగు రంగు ల పతాకాలతో, పుష్పాలతో అలంకరిస్తారు . ఈ సంవత్సరం బు ద్ధపూ ర్ణిమ మే 13వ తేదీ వస్తున్నది.

మే నెలలో సిక్కింలో అంతర్జాతీయ పుష్పోత్సవం జరుపుతారు. అదేవిధంగా తమిళనాడులోని ఊటీలోనూ నెల రోజుల పాటు వేసవిఉత్సవం జరు గు తు ంది. రకరకాల పుష్పాలకు ప్రసిద్ధిగాంచిన అతి చిన్న రాష్ట్రమైన సిక్కింలో మే నెలలో అనేక చోట్ల పుష్ప ప్రదర్శనలు జరుగుతాయి.

మే నెలలో జరుగనున్న 110వ పుష్పప్రదర్శన సందర్భంగా ఊటీలోని గవర్నమెంట్ బొటానికల గార్డెన్స్ రంగు రంగు ల పుష్పాలతో చూ పరు లకు కను లవిందు చేయ ను న్నాయి . భారతదేశంలోనే ఒకే ఒక కార్క్ ట్రీ,సూపర్ బార్క్ ట్రీ, కోతు లు ఎక్కని 'మ ంకీ పజిల ట్రీ'తో సహా ఇక్కడ దాదాపు 650 రకాల మొక్కలు, చెట్లు ఉన్నాయి. వేసవి ఉత్సవంలో ప్రధాన ఆకర్షణ పుష్పప్రదర్శన!

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :



నీలగ్రహం

చూడడానికి నెప్ట్యూన్ గ్రహం వు వ్యూ ర్తిలా య్రు రేనుజ గ్రహాన్ని పోలి ఉంటుంది. రెండూ కూడా నీలం-పచ్చ వాల్పు మ·బంతు ల్లా కనిపిస్తాల్తు . అల్తు నప్పిటికీ మొదటి గ్రహానికి దాని జలరూ పాన్ని అను సిరించి రోవు న సివు ద్ర దేవతు పెట్టార్ర . వాతావరణం లోని వీ థేన, ఎర్ర వెలుగును పెల్చేయు డం కారణంగా ఈ గ్రిహం నీలం రంగులో కనిపిస్తున్నదని చెబుతారు.


బెర్లిన పిరిశోధనశాలకు చెందిన జోహిన గాటఫ్రెడ్ 1846 సెప్టెంబర్ 23వ తేదీ ఈ గ్రహాన్ని కను గొన్నాడు . ఈ గ్రిహం చు ట్యూ సల్లటి వలయూ లు ఉన్నాల్తు . అవి తు పాను ల్పైఉంటాయు ని ఖగోళశాస్త్రజ్ఞులు భావిస్తున్నార్ర . గ్రిహం చు ట్యూ నాలు గు వలయూ లు ఉన్నాల్తు . వీటిలో రెండు వలయూ లు పలచగానూ, రెండు వలయాలు చిక్కగానూ ఉన్నాయి.

నెప్ట్యూన్ గ్రహానికి ఎనివు ది చంద్రు ళ్ళ ఉన్నాల్తు . వాటిలో నాలు గు వలయూ లకులోబడి ఆ గ్రహాన్ని చు ట్టి వస్తున్నాయి. వాటిలో ఒక చంద్రుణ్ణి ట్రైలాన్ అంటారు. ఇది వు గతా ఏడు కన్నా చాలా భిన్నమైనది. వు గిలిన చంద్రుళ్ళకు వ్యతిరేకదిశలో నెప్ట్యూన్ గ్రహాన్ని చుట్టివస్తుంది.

సూ ర్యుడికీ, నెప్ట్యూన్‌కూ ఉన్న మధ్య దూరం దాదాపు 4.501 బిలియన్ కిలోవీ టర్ల .

మన పరిసరాలు

శాటలైట్ టెలివిజన్



టీవీల కారణంగా పిల్లల చదు వూ పాడవుతు న్నవి; చదు వూ నుంచి వాళ్ళ ద ష్టిని దారి వు ళ్ళిస్తున్నాల్తు -వు నం తల్లి దండ్రు ల ను ంచి తరచూ వినే వివు ర్శ ఇది. అల్తు నా, వూ ర్తు తూ న్న ఈ కాలంలో టీవీలన్నవి వు న జీవితాల్లో విడదీయు రాని భాగంగా తయూ రయ్యూ య్యు న్నవి వూ త్రం కాదనలేని వాస్తివం. అది సిరే, అసిలు టీవీ ప్రిసారాలు ఎలా జరుగుతున్నాయో మీరెప్పుడైనా ఆలోచించారా? టీవీ కార్యక్రవూ లను దూ రప్రాంతాలకు ప్రిసారం, చేయు డానికి ఆర్టిఫిసీయు లశాటలైట్లను అంటే క త్రిపు ఉపిగ్రహాలను ఉపియో గిస్తార్ర .

శాటలైట్లు చిన్నదిగా ఉండడం వల్ల, దాని ద్వారా ప్రిపించ వు ంతటా ఉన్న టీవీ సెట్లకు 'సిగ్నల్స' పింపిడం సాధ్యమవుతుంది. జియో-స్టేషనరీ శాటలైట్ భూమివేగానికి సమానమైన వేగంతో తిరగడం వల్ల, అది ఒకే చోట నిలకడగా ఉన్నట్లు కనిపిస్తుంది. దాని ఫోకసువూ త్రం భూ వి పైఒక నిర్ణీత ప్రిదేశం వీ ద కేంద్రీకరించబడి ఉంటు ంది.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

ఇసుక – ఆసక్తికర వాస్తవాలు



సముద్ర తీరంలో విస్తారంగా కనిపించే ఇసుక మేటలు ఒకప్పుడు బ్రహ్మాండమైన రాకాసి బండలు అంటే నమ్మశక్యం కాదు కదూ ? అయినా అది నిజం. వేలాది సంవత్సరాలుగా ప్రకృతి శక్తుల తాకిడికిలోనై బండలు క్రమక్రమంగా ఇసుక రేణువులుగా మారిపోయాయన్న మాట! నిరంతరాయంగా లేచే బలమైన సముద్రపుఅలల తాకిడికి మొదట బండలలో పగుళ్ళు ఏర్పడి, సముద్రంలోకి విరిగి పడతాయి. అక్కడ జరిగే నిర్విరామ రాపిడితో పాటు, నీటిలోని వివిధ రసాయనిక పదార్థాల చర్యల ప్రభావంతో అవి చిన్న చిన్న ముక్కలుగా తయారమౌతాయి. ఆ తరవాత అవి చిన్న చిన్న ఇసుక రేణువులుగా అలలద్వారా తీరానికి కొట్టుకువస్తాయి.

ఇసుక రంగు అవి తయారయిన బండరాతి రంగు మీద ఆధారపడి ఉంటుంది. ఒక్క హవాయి తీరంలో కనిపించే నలుపు ఆకుపచ్చ రంగులు మాత్రమే దీనికి మినహాయింపు. అగ్నిపర్వతాల లావా, సముద్ర జలాలతో కలవడం వల్ల ఏర్పడిన రంగులు అవి.

మన దేశం గురించి తెలుసుకుందాం

విజ్ఞాన శాస్త్రం – శాస్త్రవేత్తలు

1. రాకేశ్‌శర్మను అంతరిక్షానికి తీసుకువెళ్ళిన వ్యోమనౌక పేరేమిటి?





2. మనకు గంగానది తెలుసు. మరి దక్షిణ గంగోత్రి అని ఒక పరిశోధనా నిలయానికి పేరు పెట్టారు. అది ఏదో తెలుసా?

3. నూరేళ్ళు నిండు జీవితం జీవించిన ప్రసిద్ధ భారతీయ ఇంజినీర్ – రాజనీతివేత్త ఎవరు ?

4. డా. సలీం అలీ ఎవరు ? ఆయన విజ్ఞానశాస్త్రం ఏ విభాగంలో ప్రసిద్ధుడు ?


5. మహావీరాచార్య ఎవరు ? ఆయన రచించిన ప్రసిద్ధ గ్రంథం ఏది?



(జవాబులు 66వ పుటలో)



ఫోటో వ్యాఖ్యల పోటీ



MAHANTESH C. MORABAD

ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



MAHANTESH C. MORABAD

వ్యాఖ్యలను కాంపిటీషన పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు జూలై 2006 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.
ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.

అభినందనలు

మార్చ్ నెల పోటీ ఫలితాలు

జి. వేణుగోపాల
10/38, గాంధీరోడ్డు రెండవ వీధి
తిరుత్తణి - 631 209
(తమిళనాడు)

ఫొటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫోటో : ఇదో విడిపించుకుని వస్తాను!
రెండవ ఫొటో : అంతవరకు కాచుకోలేను!



సమాధానాలు :

1. సౌమ్యజటి - II
2. అంటార్కిటికాలోని భారతీయ పరిశోధనా నిలయం.
3. సర్. మోక్షగుండం విశ్వేశ్వరయ్య.
4. సుప్రసిద్ధ పక్షుల పరిశోధకుడు. భారతదేశ పక్షుల గురించి సమగ్రంగా పరిశోధనలు జరిపాడు.
5. 9వ శతాబ్దానికి చెందిన గణిత శాస్త్రజ్ఞుడు. గణిత్ సార సంగ్రహా.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

CHANDAMAMA (Telugu) MAY 2006
Regd. with Registrar of Newspaper for India No. 1114/57
Regd No. TN/CC(S)Dn/159/06-08
Licensed to post WPP - Inland No.TN/CC(S)Dn/84/06-08, Foreign No. 85/06-08